క్లుప్తంగా

పాఠశాలకు పూర్వ విద్యార్థి విరాళం



సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎంఈఓ

బచ్చన్నపేట : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు అదే పాఠశాల పూర్వ విద్యార్థి విరాళం అందించినట్లు ఎంఈఓ ఇర్రి వెంకట్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పాఠశాలలో 1984–85 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థి సీఎం. హరిచరణ్ రాజు రూ.40 వేలు విరాళంగా ఇచ్చారని అన్నారు. అదే విరాళంతో సైన్స్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసి, ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా హరిచరణ్‌రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి..



నర్మెట : మండలంలోని దుర్గామాతా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలకు ఆర్యవైశ్య సంఘం తరఫున రూ.20,116లు, చాడవరపు శ్రీనివాస్ రూ.20,116లు, అర్జుల వేణుగోపాల్ రెడ్డి రూ.5,116లు, హేమశివకాంత్‌రెడ్డి రూ. రూ.5,116లు, గుర్రాల మహిపాల్‌రెడ్డి రూ.5,016లు, ప్రజ్ఞాపురం సంపత్ సాంబయ్య రూ.5,016లు, బెంగళూర్ బేకరి రూ.5,016లు, దాన్నరపు రంజిత్ రూ.5,016ల విరాళాలు కమిటికి అందజేశారు. అధ్యక్షుడు బూస అంజయ్య, గౌరవ అధ్యక్షుడు జింగిటి అంజయ్య, ఉపాధ్యక్షుడు పినింటి రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పొన్నం బాలకృష్ణ, ఇమ్మడి గాల్‌రెడ్డి, గోపగోని సుదర్శన్, ఆమెడపు అనంతరెడ్డి, తిరుపతిరెడ్డి, రజనీకాంత్ పాల్గొన్నారు.

శివాలయ అభివృద్ధికి..

మండల కేంద్రంలోని శివాలయంలో ఇటీవల విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. కాగా ఆలయ అభివృద్ధికి ప్రజ్ఞాపురం అంజయ్య దంపతులు రూ.10,016లు, చిర్ర ఎల్లారెడ్డి రూ.10,116లు, సంగి మల్లేషం దంపతులు రూ.5,016లు ఆలయ కమిటీ అధ్యక్షుడు గంగం నర్సింహా రెడ్డికి విరాళం అందజేశారు.

బుద్ధుడి విగ్రహావిష్కరణ



జనగామ రూరల్ : మండలంలోని గానుగుపహడ్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుద్ధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంఈఓ వంగాల రాజేందర్, ఫౌండేషన్ ప్రతినిధులు గౌతమ బుద్ధుడి విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. బుద్ధ ఫౌండేషన్ ద్వారా చైతన్య కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో దాగిఉన్న కళా నైపుణ్యానికి వెలికి తీయడానికి కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో విమలాదేవి, దొంతుల శేఖర్, గుంటుపల్లి మల్లికార్జున్, పులిగిల్ల సుభాష్, అన్వేష్, అజయ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా అభివృద్ధి పనులు

సెంట్రల్ లైటింగ్, డివైడర్ పనులు సాగేనా?

- బస్‌స్టేజీ, కొత్తకాలనీలో జఠిలమైన పారిశుద్ధ్య సమస్య
- బిల్లుల జాప్యంతోనే కదలని పనులు



కొత్తకాలనీలో డ్రెయినేజీ లేక నిలిచిన మురుగు



అసంపూర్తిగా నిలిచిన రోడ్డు డివైడర్ పనులు

దేవరుప్పుల : సుందరీకరణ నేపథ్యంలో చేపట్టిన మండలంలోని అభివృద్ధి పనులు అసంపూర్తిగానే మిగిలిపోయాయి. బీఆర్‌ఎస్ హయాంలో దేవరుప్పుల–విస్నూర్ వరకు పలు చోట్ల చేపట్టిన రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ మిగులు పనులు ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఒక్క అడుగు ముందుకు కదలడం లేదు. దీంతో ఆయా గ్రామాల్లో నెలకొన్న అసౌకర్యాల పట్ల సర్వత్రావిమర్శలు వెల్లువెత్తున్నాయి. గత ప్రభుత్వం హయాంలో అప్పటి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు సీఆర్‌ఆర్ గ్రాంటు కింద రోడ్డు వెడల్పు, సుందరీకరణ కోసం రెండు దఫాలుగా రూ.11.78 కోట్ల నిధులు మంజూరు చేయించారు. ఈ నిధుల కింద దేవరుప్పుల పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి పాలకుర్తి మండలం విస్నూర్ వరకూ పలు చోట్ల రోడ్డు వెడల్పు, దేవరుప్పుల నుంచి కొత్తకాలనీ, ధర్మాపురం, మైలారంలో సెంట్రల్ లైటింగ్ కోసం పనులు చేపట్టారు.

ఆగిన పనులతో ప్రజల ఇక్కట్లు

అసెంబ్లీ ఎన్నికల ముందు రోడ్డు డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనుల కోసం దేవరుప్పుల–కొత్తకాలనీలో రేకుల షెడ్లు, ఇంకుడు గుంతలు, పాత మురుగు కాల్వలు తొలగించారు. రోడ్డు వెడల్పుతో కొత్తగా మురికి కాల్వలు రాకపోవడంతో బస్‌స్టేజీ వాసులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. కొత్తకాలనీలో రోడ్డు పనులతో ఇళ్లు కిందకి పోయి వర్షాకాలంలో జలమయమవుతుందని వాపోతున్నారు.

బిల్లు చెల్లింపుల జాప్యంతోనే.?

రోడ్డు వెడల్పు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాలను చేపట్టి కొత్తకాలనీ వరకు మట్టి సామర్థ్యాన్ని బట్టి బీటీ, సీసీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ కోసం విద్యుత్ లైన్లు వేశారు. దీంతో పాటు ధర్మాపురం, మైలారంలో స్థలసేకరణ కుదిరితే అక్కడ సెంట్రల్ లైటింగ్ వేసేందుకు శ్రీకారం చుట్టేలోపు అసెంబ్లీ ఎన్నికలు రావడంతో పనులకు బ్రేక్‌పడింది. సుమారు రూ.6 కోట్ల మేరకు పనులకు నేటికి పైసా రాకపోవడంతోనే కాంట్రాక్టర్ మిగులు ప నులు చేయడం లేదని విశ్వసనీయ సమాచారం.

ఇంట్లోకి నీళ్లు వస్తున్నాయి



రోడ్డు నిర్మాణ పనులకు ఏడాది క్రితం పాత మోరీలు తొలగించారు. దీంతో ఇంట్లో వాడే మురుగు నీటితోపాటు వర్షం వస్తే చాలు ఇంట్లోకి నీళ్లు వస్తున్నాయి. ఇంటి ముందు నిలిచిన మురికినీటి వాసనతో ఇబ్బంది పడుతున్నాం. కొత్త ప్రభుత్వం మా కాలనీని పట్టించుకొని పనులు త్వరగా పూర్తి చేయాలే, లేకుంటే వర్షకాలంలో నీళ్లు నిలిచి ఇల్లు కూలిపోతుంది.

– ఓర్సు యాదమ్మ, కొత్తకాలనీ, దేవరుప్పల

కాల్వల పనులు చేపట్టాలి



గతంలో మా ఇంటి ఎదుట డ్రెయినేజీ లేక ఇంకుడు గుంతలు ఏర్పాటు చేశాం. రోడ్డు వెడల్పుతో ఉన్న ఇంకుడు గుంతలు మూసేశారు. దీంతో ఏడాదిన్నర నుంచి ఇళ్లలోని మురుగు నీటిని మోటార్లతో పంపియాల్సి వస్తోంది. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని రోడ్డు పనులు చేపట్టి మురుగు కాల్వల పనులు చేపట్టాలి.

– కొంగ వేణు, బస్‌స్టేజీ కాలనీ

చర్యలు తీసుకుంటున్నాం..



దేవరుప్పుల–కొత్త కాలనీ మధ్య డబుల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ పనులకు చర్యలు తీసుకుంటున్నాం. ఇటీవలే ఎమ్మెల్యే సమీక్ష జరిపారు. రోడ్డు మధ్య డివైడర్ గుంతలు ప్రమాదకరంగా ఉన్నాయన్న సూచనల మేరకు ప్రస్తుతం మట్టి పోయించాం.

– రామలింగాచారి, పీఆర్, డీఈ

దేవాదుల నీటితో పంటలు కాపాడండి

- సీపీఐ జిల్లా కార్యదర్శి రాజారెడ్డి



ఎండిన వరిని పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

జనగామ రూరల్ : దేవాదుల నీటితో చెరువులు నింపి ఎండుతున్న పంటలను కాపాడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని వడ్లకొండ గ్రామంలో ఎండిన వరిపంట పొలాలను సీపీఐ రైతు సంఘం నాయకులు పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలోని చెరువులు నింపడంలో ఇరిగేషన్, వ్యవసాయ అధికారుల సమన్వయ లోపం వల్ల పొట్ట దశకు వచ్చిన వరిపంట ఎండిపోతోందని పేర్కొన్నారు. వడ్లకొండ, గానుగపాడు, మరిగడి, పెద్దపాడు, ఎర్రగుంట తండాల్లో వందల ఎకరాలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని సాగునీరు విడుదల చేస్తే కొంత మేర నష్టాన్ని నివారించవచ్చని అన్నారు. మోటి శ్రీశైలం ,రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆది సాయన్న, జిల్లాప్రధాన కార్యదర్శి సోమయ్య, బెదిగం చంద్రయ్య, వెంకటాద్రి, గుర్రం మధు, సుదర్శన్, ఐలయ్య, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

సీజేఐటీ విద్యార్థులకు ఉద్యోగాలు



ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించి, అభినందిస్తున్న డైరెక్టర్ విజయపాల్ రెడ్డి, అధ్యాపకులు

జనగామ : మండలంలోని యశ్వంతాపూర్ క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో (సీజేఐటీ) బీటెక్ ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులు చెన్నైకి చెందిన ప్రముఖ కంపెనీలో గ్రాడ్యుయేట్ ట్రెయినీలుగా ఉద్యోగ అవకాశాలు పొందారని కళాశాల డైరెక్టర్ డి.విజయపాల్‌రెడ్డి తెలిపారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో భాగంగా శుక్రవారం సీజేఐటీలో చెన్నైకి చెందిన ప్రముఖ గెస్టాంప్ ఆటోమోటివ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రొడక్షన్ టెక్నాలజీ విభాగంలోని 45 మంది బీటెక్ ఫైనలియర్ ఎలక్ట్రికల్, మెకానికల్ విద్యార్థులకు ఆన్‌లైన్ టెక్నికల్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, టెలిఫోనిక్ హెచ్ఆర్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్ చేపట్టారు. అనంతరం క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 9 మంది విద్యార్థులను గ్రాడ్యుయేట్ ట్రెయినీ ఇంజినీర్లుగా వార్షిక ప్యాకేజీ రూ.2లక్షల నుంచి రూ.3.20లక్షల వరకు ఎంపిక చేసినట్లు డైరెక్టర్ తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు డి.విజయపాల్ రెడ్డి ఉద్యోగ నియామక పత్రం అందించి, అభినందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి, ట్రెయినింగ్ ప్లేస్‌మెంట్ అధ్యాపకులు అషేర్, సుధీర్, నీలిమా, కరుణాకర్, సరితా పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న ఫౌండేషన్ బాధ్యులు

కొడకండ్ల : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు సెవెన్‌రా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ గ్రేస్‌కేజీయా రాణి పాల్గొని మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు దాతలు చేయూత నివ్వడం అభినందనీయమన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. ఈ జీఎస్ డైరెక్టర్ యాకయ్య, ఫౌండేషన్ చైర్మన్ తిప్పారపు కీర్తికుమార్, రవికుమార్, మనోహర్, వెంకన్న, సోమయ్య, యాకయ్య, వెంకన్న పాల్గొన్నారు.

దేవాదుల సాగునీరు విడుదల

చిల్పూరు : మండలంలోని చిన్నపెండ్యాల సమీపంలో 33వ నంబర్ దేవాదుల పైపులైన్ వద్ద శుక్రవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు దేవాదుల ఇన్‌చార్జ్ అశోక్, నాయకులు, రైతుల సమక్షంలో గేట్‌వాల్వ్ ఓపెన్ చేసి మల్లంకుంట్ల, గార్లకుంట చెరువుల్లోకి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరికి పార్టీ నాయకులు, రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు సురేష్, గ్రామశాఖ అధ్యక్షుడు ఇల్లందుల యాదగిరి, నాయకులు మామిడాల లింగారెడ్డి, తాళ్లపల్లి సమ్మయ్య, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు నీల రాజులు మాట్లాడారు. కార్యక్రమంలో భిక్షపతి, బుచ్చికొమురయ్య, హరిబాబు, రాజు, సుధాకర్, భూషణ్, తిరుపతి, రవీందర్‌రెడ్డి, యాకరాజు, సోమరాజు, రైతులు పాల్గొన్నారు.

చెరువులు, కుంటలు నింపుకోవాలి

బచ్చన్నపేట : మండలంలోని ఆయా గ్రామాల్లో గల చెరువులు, కుంటలను దేవాదుల నీటితో నింపుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని తమ్మడపల్లికి కాల్వల ద్వారా వస్తున్న నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని తమ్మడపల్లి, చిన్న రామన్‌చర్ల గ్రామాలకు సాగు నీటిని విడుదల చేశారని తెలిపారు. నాయకులు బాల్‌రాజు, శ్రీనివాస్‌రెడ్డి, రాజు, రాజిరెడ్డి పాల్గొన్నారు.

స్తంభాలు తొలగించి..రోడ్డు పనులు చేపట్టాలి

- సీపీఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



సంతకాలు సేకరిస్తున్న సీపీఎం నాయకులు

జఫర్‌గఢ్ : మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామంలో విద్యుత్ స్తంభాలను తొలగించిన తర్వాతే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని సీపీఎం గ్రామ కార్యదర్శి వడ్లకొండ సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓబులాపూర్ క్రాస్ నుంచి తమ్మడపల్లి (జి) మీదుగా పాలకుర్తి మండలం బొమ్మెర వరకు డబుల్ రోడ్డు మంజూరైందన్నారు. తమ్మడపల్లి (జి) గ్రామంలో రోడ్డుపై ఉన్న విద్యుత్ స్థంభాలను తొలగించకుండా సంబంధిత కాంట్రాక్టర్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి క్షేత్ర స్థాయిలో నిర్మాణ పనులు నిబంధనల మేరకు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక నాయకులు ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా చూడాలని ఆయన కోరారు. లేని పక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. నాయకులు చిలువేరు మల్లేష్, నక్క యాకయ్య, ముక్కెర రాజు, రాములు, పులిగిల్ల నాగరాజు, చిలువేరు ఎల్లయ్య, వడ్లకొండ రాజు, వేల్పుల పెద్ద రాములు, కొంతం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

మిత్రుల కుటుంబాలకు చేయూత



రఘునాథపల్లి: సాయం అందజేస్తున్న స్నేహితులు



దేవరుప్పుల: నగదు అందజేస్తున్న మిత్రులు

రఘునాథపల్లి : మండలంలోని నిడిగొండకు చెందిన బపోజి తిరుమలాచారి (52) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. 1986–87లో పదో తరగతి చదివిన స్నేహితులు శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా మిత్రులు జమ చేసిన రూ.10 వేల నగదు, క్వింటా బియ్యాన్ని మృతుడి తల్లి యశోదకు అందజేశారు. మిత్రులు గైని శ్రీనివాస్, గొట్టం కరుణాకర్‌రెడ్డి, పేర్ని వీరస్వామి, ప్రభాకర్, బత్తిని నర్సింహులు, భానుజి, మల్లేష్, ప్రభాకర్, రవీందర్, మహేందర్‌జీ, మదన్‌మోహన్, యాదగిరితో పాటు తదితరులు ఉన్నారు.

విద్యార్థుల ఆర్థికసాయం

దేవరుప్పుల : మండలంలోని పెద్దమడూరుకు చెందిన జోగు రాజాఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. కాగా పూర్వ విద్యార్థులు శుక్రవారం రూ.21 వేల ఆర్థికసాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, గోడిశాల కిరణ్, బోరెం నరేందర్‌రెడ్డి, వరికుప్పల యాదగిరి, గొడిశాల వెంకటేశ్వర్లు, పాండురాజుల మధు, జుంకాల ఉపేందర్, మామిండ్ల ప్రశాంత్, చొప్పరి కుమార్, గొడిశాల సంతోష్, మునిగొండ రవి, నరసింహచారి, బూడిది ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

రఘునాథపల్లి: విద్యార్థులతో ఉపాధ్యాయులు



నర్మెట: చిత్రాలను పరిశీలిస్తున్న శ్రీకాంత్



స్టేషన్‌ఘన్‌పూర్‌లో..



ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

జిల్లా వ్యాప్తంగా సీవీ రామన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సైన్స్‌తోనే సర్వం ముడిపడి ఉందని శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రతిభ చూపినపుడే దేశం అన్నిరంగాల్లో విజయం సాధిస్తోందని పలువురు కొనియాడారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్లు ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



తరిగొప్పుల : సైన్స్ దినోత్సవంలో పాల్గొన్న జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు



జనగామ: విద్యార్థులకు గోల్డ్ మెడల్, ప్రశంసపత్రాలు అందజేస్తున్న ఉపేందర్‌రెడ్డి



కొడకండ్ల: కేజీబీవీలో ఎస్‌ఓ మమత, ఉపాధ్యాయులు



జనగామ రూరల్: సెయింట్ మేరీస్‌లో..



బచ్చన్నపేట: మోడల్ స్కూల్‌లో..



దేవరుప్పుల: సైన్స్ ఎగ్జిబిట్లతో విద్యార్థులు



పాలకుర్తి టౌన్: విద్యార్థులు రూపొందించిన ఎగ్జిబిట్లను తిలకిస్తున్న హెచ్‌ఎం శోభారాణి

స్వయం పరిపాలన దినోత్సవం



దేవరుప్పుల : మండలంలోని చిన్నమడూర్ హైస్కూల్‌లో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ జి.కళావతి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆర్జేడిగా నరేష్, డీఈఓగా ఉదయ్ కిరణ్, ప్రధానోపాధ్యాయులుగా అక్షయ విధులు నిర్వర్తించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

మేరు కులస్తులను బీసీ–ఏలో చేర్చాలి

పాలకుర్తి టౌన్ : కుట్టు మిషన్ వృత్తిదారులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని, మేరు కులస్తులను బీసీ–ఏలో చేర్చాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు కీర్తి రాజ్‌కమల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుట్టుమిషన్ సృష్టికర్త ఎలియస్ హూవే జయంతి పురస్కరించుకొని శుక్రవారం టైలర్స్ డేను మేరు సంఘం భవనంలో నిర్వహించారు. మేరు కుల దైవం జటగిరి శంకరదాసమయ్య, ఎలియాస్ హూవే చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి, జెండాను ఆవిష్కరించారు.

బద్ది పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ

బచ్చన్నపేట : మండలంలోని చిన్నరామన్‌చర్లలో నిర్మించిన ఆలయంలో బద్ది పోచమ్మ విగ్రహాన్ని శుక్రవారం ప్రతిష్ఠించినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామస్తులంతా మంగళహారతులతో పోచమ్మ ఆలయం వద్దకు రాగా వేదమంత్రాల నడుమ విగ్రహ ప్రతిష్ఠ చేసినట్లు పేర్కొన్నారు.

'స్థానిక' అభ్యర్థులను ఏకగ్రీవం చేసుకోవాలి

బచ్చన్నపేట : త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీల్లో ఉన్న అభ్యర్థులను ఏకగ్రీవం చేసుకోవడానికి ప్రయత్నించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తమ్మడపల్లికి చెందిన పార్టీ ఉపాధ్యక్షుడు మట్టి బాల్‌రాజు, కొడవటూర్ దేవస్థాన డైరెక్టర్ కాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలను శాలువాలతో సన్మానించారు.

ఇండియన్ బ్యాంకు ఎదుట సిబ్బంది సమ్మె

చిల్పూరు : మండలంలోని మల్కాపూర్ ఇండియన్ బ్యాంకు ఎదుట శుక్రవారం అదే బ్యాంకు సిబ్బంది సమ్మె నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకులలో రిక్రూట్‌మెంట్ కావాలని, ఐదురోజులు మాత్రమే బ్యాంకు పనిదినాలు ఉండాలనే డిమాండ్‌తో సమ్మె చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రాజు, అసిస్టెంట్ మేనేజర్ శివ, కరీంనగర్ జోన్ వైస్ ప్రెసిడెంట్ గంగాధర్, శ్రీనాథ్, విశృత్, బత్తిని సుబాష్, గోల్డ్ అప్రైజర్ బ్రహ్మచారి, రూరల్ డెవలప్ ఆఫీసర్(ఆర్డీఓ) శ్రీకాంత్‌రెడ్డి, రాజేశ్వరి, రజియా తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభం తొలగింపు

స్టేషన్‌ఘన్‌పూర్ : మండలంలోని ఇప్పగూడెంలో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణంలో భాగంగా


సంక్షిప్త సమాచారం

డ్రెయినేజీ మధ్యలో ఉన్న విద్యుత్‌స్తంభం తొలగించాలని బీఆర్‌ఎస్ నాయకులు, గ్రామస్తులు డిమాండ్ చేశారు. దీంతో సంబంధిత కాంట్రాక్టర్, విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం స్పందించారు. విద్యుత్ స్తంభాన్ని తొలగించి పక్కకు ఏర్పాటు చేశారు. గ్రామాభివృద్ధికి సీసీ రోడ్డు నిర్మాణం చేస్తున్నామని, పార్టీలకు అతీతంగా అందరూ సహకరించాలని కాంట్రాక్టర్ గొడుగు రాజయ్య కోరారు.

పౌరహక్కుల దినోత్సవం

జనగామ రూరల్ : మండలంలోని ఓబుల్ కేశవపూర్‌లో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై స్వాతి మాట్లాడుతూ..ఐక్యమత్యంతో జీవించాలని కోరారు. ఆర్ఐ వట్టిపెల్లి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి రేణుక, కారోబార్ రమేష్, ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



స్టేషన్‌ఘన్‌పూర్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని స్టేషన్‌ఘన్‌పూర్ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు అంబటి కిషన్‌రాజ్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన్‌పూర్ జెడ్పీఎస్ఎస్ విద్యార్థులకు రూ.7వేలు విలువైన క్రీడా సామగ్రిని శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సంపత్, క్లబ్ బాధ్యులు విజయ్‌కుమార్, వీటీ శ్రీనివాస్, గుండేటి సంపత్ పాల్గొన్నారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి



లింగాలఘణపురం : యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని బ్యాడ్మింటన్ కిట్ దాత ప్యాట రవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని యువతకు అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కుంటి రాంచందర్ ఆధ్వర్యంలో రవి షటిల్ బ్యాట్లను యువతకు అందజేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేందర్, వీడీసీ అధ్యక్షుడు మల్లేశం, కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

ఇసుక లారీ పట్టివేత



రఘునాథపల్లి : అనుమతి ఓ వైపు తీసుకొని.. మరో చోటుకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్న లారీని పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటన మండలంలోని కోమళ్ల చెక్‌పోస్టు వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై దూదిమెట్ల నరేష్ తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రిభువనగిరి జిల్లా బొంబాయిపల్లికి చెందిన డ్రైవర్ బద్దం సంజీవరెడ్డి లారీలో ఎలికేశ్వరం, బొమ్మపూర్ ఇసుక క్వారీ నుంచి మెట్‌పల్లి జగిత్యాలకు ఇసుక రవాణ తరలించేందుకు అనుమతులు పొందారు. ఇసుక లారీని జగిత్యాల వైపు తీసుకెళ్లకుండా అక్రమంగా హైదరాబాద్ వైపు తరలిస్తుండగా కోమళ్ల చెక్‌పోస్టు వద్ద పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఇసుక లారీని జనగామ మైనింగ్ అధికారులకు అప్పగించగా రూ.50 వేల జరిమానా విధించినట్లు తెలిపారు.

బియ్యం అందజేత

పాలకుర్తి : మండల కేంద్రంలో ఎస్సీ కాలనీకి చెందిన యాటల ఆగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. కాంగ్రెస్‌మండల నాయకుడు ఎడవెల్లి సోమమల్లయ్య శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. అలాగే గుడికుంటతండాకు చెందిన మాజీ వార్డు సభ్యుడు బానోత్ బాలు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. జిల్లా రైతుసమితి సభ్యుడు జర్పుల బాలునాయక్, సహకార బ్యాంకు మాజీ చైర్మన్ అద్దూరి మాధవరావు, మైలారం, నర్సింగాపురం, కిష్టాపురం, టీఎస్‌కే తండా, పెద్దతండా,(కె), హట్యాతండాకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు బాలు మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.